# అన్ని వర్గాల సంక్షేమానికి కృషి:ఎమ్మెల్యే


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కుషాయిగూడ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**చర్లపల్లి, మార్చి 30:** అన్ని వర్గాల సంక్షేమానికి తన వంతు కృషి చేయనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ ర్యాలీని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవుల సంక్షేమానికి తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రైస్తవుల సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవుల చర్చిల వద్ద సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేపీఎఫ్ అధ్యక్షుడు రెవ. సరిళ్ళ రాజు, బీఆర్ఎస్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్, కేపీఎఫ్ ప్రతినిధులు జ్యోతి, పాస్టర్ జాన్ కెనెడి, పాస్టర్ ఉదయ్, ఏసురత్నం, సుదర్శన్, శ్యామ్, రమేశ్ పాల్గొన్నారు.

### ఆలయంలో పూజలు.. హాజరైన ఎమ్మెల్యే

**ఉప్పల్:** బాలాంజనేయ రామలింగేశ్వర స్వామి గణపతి ప్రత్యేక శనైశ్చర ధ్వజప్రతిష్ఠ మహోత్సవం ఉప్పల్‌లో నిర్వహించారు. ఉప్పల్ రింగ్‌రోడ్డులోని ఆలయంలో జరిగిన కార్యక్రమానికి జగద్గురువులు ఆది శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్యా పీఠాధీశ్వరులు శ్రీవిద్యారణ్యభారతి మహస్వామి, యంత్ర ప్రతిష్ఠ మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గొని, దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మాముదాల పాండురంగశర్మ, డాక్టర్ శ్రీకాంతశర్మ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠ


తూంకుంటలో మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి


రావల్‌కోల్‌లో ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**శామీర్‌పేట, మార్చి 30:** తూంకుంట మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన మల్లికార్జునస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావుతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజలు, భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అగ్నిగుండాలు, గులుసులు తెంపుట, అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వాణివీరారెడ్డి, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

**మేడ్చల్ రూరల్:** మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో నూతనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఈ ఉత్సవంలో పాల్గొని పూజలు జరిపారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వైస్ ఎంపీపీ వెంకటేష్, మాజీ సర్పంచ్ మహేందర్, నాయకులు సత్యనారాయణరెడ్డి, హరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన మున్నూరుకాపులు


సీఎం రేవంత్ రెడ్డిని మున్నూరుకాపు సంఘం నాయకులు

**మేడ్చల్, మార్చి 30 :** సీఎం రేవంత్ రెడ్డిని నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం నాయకులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు కుల సంఘం భవనాల నిర్మాణం కోసం ఔటర్ రింగు రోడ్డు వెంట, మండల కేంద్రాల్లో స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు సురేశ్ పటేల్, చిందం మహేందర్ పటేల్, నర్సింగరావు పటేల్, భాస్కర్, కన్నా పటేల్, లక్ష్మణ్, మురళీధర్, నరేందర్, రఘురాం, రాంగోల్, రాంశెట్టి, వెంకటేశ్ తదితరులు సీఎం రేవంత్‌ను కలిసి వారిలో ఉన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం..


అల్వాల్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి


**మల్కాజిగిరి, మార్చి 30:** ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం లక్ష్మీనగర్ కాలనీలో నాలాను కూల్చివేస్తున్నట్లు సమాచారం రావడంతో హుటాహుటిన కార్పొరేటర్ వచ్చి నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లక్ష్మీనగర్ కాలనీలో ప్రైవేటు వ్యక్తులు అనుమతి లేకుండా నాలాను కూల్చి వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుమన్నారు. నాలాను కూల్చి వేయడంతో మురుగు నీటితో పాటు వరదనీరు ప్రవాహం నేరుగా వెళ్లకుండా కాలనీలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. నాలాను పునర్మిస్తామన్నారు. మరోసారి ఇటువంటి సంఘటను జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్, లక్ష్మణ్‌రావు, సూర్య, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి, అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ


భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

**కీసర, మార్చి 30:** కీసరగుట్టలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శనివారం బొడ్రాయి, ఎల్లమ్మ, పోచమ్మ, ఈదమ్మ అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. అనంతరం మాజీ సర్పంచ్ మాధురి వెంకటేశ్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేశ్‌గుప్త, నాయకులు వెంకటేశ్ ముదిరాజ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ


ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు,నాయకులు

**ఘట్‌కేసర్,మార్చి30:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 3వ వార్డు బొక్కొనిగూడ గ్రామంలో శనివారం అభయా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ పూజారులు హోమం,వినాయక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి,చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్ యాదవ్,నాయకులు హరివర్ధన్ రెడ్డి,మహేశ్‌గౌడ్,3వ వార్డు కౌన్సిలర్ సంగీతా ప్రభాకర్‌రెడ్డి,కౌన్సిలర్లు,కార్యకర్తలు,భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు నిజాంపేట్‌లో ఉచిత వైద్యశిబిరం

**దుండిగల్, మార్చి 30:** మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిజాంపేట్ కార్పొరేషన్,12వ డివిజన్‌లోని ఇందిరమ్మకాలనీ ఫేజ్-2,కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఉదయం 9:30 నుంచి మధ్నాహ్నం 1 గంటల వరకు ఉచితవైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# సర్కారు బడుల్లో వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలి


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్, మార్చి30(నమస్తే తెలంగాణ):** అమ్మఆదర్శ కమిటీలతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశం హాల్‌లో శనివారం అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి సౌకర్యం, తరగతి గదుల్లో మరమ్మతులు, టాయిలెట్లు తదితర వసతులను విద్యార్థులకు కల్పించాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులు గురించి కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజినీర్లు ఏజన్సీలను నియమించాలన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగ్యస్త, విద్యాధికారి విజయ కుమారి, ప్రణాళిక అధికారి మోహన్‌రావు, ఆర్అండ్‌బీ ఈఈ శ్రీనివాస్, వివిధ విభాగాల ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : ఎమ్మెల్యే



లబ్ధిదారురాలికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి

**నేరేడ్‌మెట్, మార్చి 30:** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నేరేడ్‌మెట్ డివిజన్ వెంకటేశ్వరనగర్ కాలనీకి చెందిన శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీకి దరఖాస్తు చేసుకోగా మంజూరైన లక్షా 10వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం లబ్ధిదారుని భార్య ఏవి.రమణికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని అన్నారు.

## ద్విచక్రవాహనదారుడిపై లారీ యజమాని దాడి

**మేడ్చల్, మార్చి 30:** నెమ్మదిగా వెళ్లాలని సూచించిన ద్విచక్ర వాహనదారుడిపై ఓ టిప్పర్ లారీ యజమాని దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం .. మండలంలోని శ్రీరంగవరం గ్రామానికి చెందిన ఆంజనేయులు శుక్రవారం రాత్రి తన బైక్‌పై రాయిలాపూర్ గ్రామం వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో క్రషర్‌మిషన్ నుంచి అధిక లోడుతో వెళ్తున్న టిప్పర్ వేగంగా వెళ్తుండడంతో అందులోని డస్ట్, చిప్స్ ద్విచక్ర వాహనదారులపై, రోడ్డుపై పడింది. దీంతో నెమ్మదిగా వెళ్లాలని ద్విచక్ర వాహనదారుడు సూచించాడు. లారీ డ్రైవర్ తాను ఇలాగే వెళ్తానని వాగ్వాదానికి దిగి వాహన యజమాని అయిన ప్రవీణ్‌రెడ్డికి సమాచారం అందించారు. మిత్రులతో కలిసి సంఘటనా స్థలానికి వచ్చిన ప్రవీణ్‌రెడ్డి మద్యం మత్తులో ఆంజనేయులుపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డాడు. ఆగ్రహించిన బాధితుడు, శ్రీరంగవరం గ్రామస్తులు శనివారం ఉదయం క్రషర్‌మిషన్ నుంచి వచ్చే టిప్పర్ లారీలను రోడ్డుపై నిపివేసి ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన విరమింపజేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పలువురు బీజేపీ నాయకులు రిమాండ్

**పీర్జాదిగూడ, మార్చి30:** పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఘటనలో ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు మరో నలుగురు బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం... హోలీ పండుగ సందర్భంగా చెంగిచర్ల పిట్టల బస్తీలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడ్డ బాదితులను పరామర్శించడానికి వచ్చిన బండి సంజయ్‌తో పలువురు నాయకులు పోలీసులు అడుకున్న వినకుండా బారి కేడ్లను తోసుకుంటూ వెళ్లారు. ఈ ఘటనలో జరిగిన తోపులాటలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించి, గాయపరిచారని నాచారం సీఐ నందీశ్వర్‌రెడ్డి మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా శనివారం ఘట్‌కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి పాటు మరో నలుగురు నాయకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఆస్తిపన్ను చెల్లింపునకు నేడే ఆఖరు రోజు


ఆస్తిపన్ను వసూలు సందర్భంగా చెక్కులను సేకరిస్తున్న సర్కిల్ సిబ్బంది.

**కాప్రా, మార్చి 30:** ఆస్తిపన్నులు చెల్లించేందుకు నేడే ఆఖరి రోజని, ఆదివారం కాప్రాసర్కిల్ కార్యాలయంలో పన్ను చెల్లింపు కౌంటర్లు తెరిచి ఉంటాయని కాప్రాసర్కిల్ ఏఎంసీలు షానవాజ్ హుస్సేన్, ఆనంద్ పేర్కొన్నారు. సకాలంలో ఆస్తిపన్నులు చెల్లించి జీహెచ్ఎంసీ అభివృద్ధికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. కాప్రాసర్కిల్‌లో 2023-2024 సంవత్సరానికి సంబంధించి 55863 ఆస్తుల నుంచి రూ.65.63 కోట్ల ఆస్తిపన్ను డిమాండ్ ఉందని, శనివారం సాయంత్రం వరకు రూ.54.42 కోట్ల ఆస్తిపన్ను (82.84శాతం)వసూలైనట్టు సర్కిల్ రెవెన్యూవర్గాలు తెలిపాయి.

## ఉప్పల్‌లో ఇఫ్తార్ విందు



**ఉప్పల్, మార్చి 30:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉప్పల్ ఓల్డ్‌విలేజ్‌లో కుతుబ్‌షాహి మజీద్‌లో మజీద్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఇఫ్తార్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి హాజరై ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనారు. ఈ కార్యక్రమంలో అజ్జు, అస్లాం, ఖాజా, అల్లాభాషా, మౌలాది, అష్రాఫ్, మోహమూద్ ఖాసీం, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణపై అవగాహన ర్యాలీ

జగద్గిరిగుట్ట, మార్చి 30 : నీటిని సంరక్షించడం భూమిని కాపాడటమేనని విద్యార్థులు నినదించారు. రంగారెడ్డినగర్ డివిజన్ ఆదర్శనగర్‌లో శనివారం పాఠశాలల విద్యార్థులు, స్థానికులతో కలిసి శాంతికోసం నీరు పేరుతో అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. నీటి ఆదా, వేసవిలో వినియోగంపై జాగ్రత్తలు వివరించారు. జలమండలి కార్యాలయం నుంచి గుడెనెమెట్ ప్రాంతా ల్లో తిరిగి కరపత్రాలు పంచారు. స్థానిక నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## చాత్తాద శ్రీవైష్ణవి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు తులసీజనార్ధన్‌స్వామి

**నేరేడ్‌మెట్, మార్చి 30:** చాత్తాద శ్రీవైష్ణవి బీసీ/డీ 28 కులానికి ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తులసి జనార్ధన్‌స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం యాప్రాల్‌లో చాత్తాద శ్రీవైష్ణవి జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5లక్షల జనాభా ఉన్న చాత్తాద శ్రీవైష్ణవులలో ఎంతోమంది పేదవారు ఉన్నారని వారిని ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చాత్తాద శ్రీవైష్ణవి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వారి అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సన్నిధిశ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెరంబదూర్ రమేశ్, మహిళా ఉపాధ్యక్షురాలు లలిత, సహాయ కార్యదర్శి రామానుజపురం శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, సలహాదారులు పరాంకుశం వెంకట రమణ, కేశవ్ కుమార్, ప్రచార కార్యదర్శి వెంకటయోగి రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కీసర, మార్చి 30:**కీసరకు చెందిన చిలుక గట్టయ్య ఇటీవల మృతిచెందాడు. వారి కుటుంబాన్ని శనివారం బీఆర్ఎస్ నాయకుడు నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం చేశారు.

# రేవంత్‌రెడ్డి మల్కాజిగిరికి ఒరగబెట్టిందేమీ లేదు

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- ప్రజా సంక్షేమం కోసం పాటుపడే 'రాగిడి'ని గెలిపించుకోవాలి
- కుత్బుల్లాపూర్‌లో విస్తృత ప్రచారం


కుత్బుల్లాపూర్ హెచ్ఎంటీ మైదానంలో వాకర్స్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

కుత్బుల్లాపూర్, మార్చి 30: గతంలో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందిన ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడ ఒరగబెట్టిందేమిలేదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి కుత్బుల్లాపూర్ హెచ్ఎంటీ మైదానంలో వాకర్స్‌తో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక్కడ ఎంపీగా గెలిచి ఏనాడు ఇక్కడి సమస్యలు పట్టించుకున్న పాపానపోలేదన్నారు. కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా తన సొంతంగా తీసుకొచ్చిన దాఖలాలే లేవన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలకు ప్రజలకు చేరవేయడంతోపాటు అనుభవం ఉన్న వ్యక్తి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కేఎం గౌరీశ్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, విజయరామ్‌రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

# నిషేధిత చరస్ మందు పట్టివేత

దుండిగల్, మార్చి 30: నిషేధిత చరస్ మందును విక్రయిస్తున్న ఓ నిందితుడిని దుండిగల్ పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి చరస్ మందుతోపాటు రూ.11వేల నగదు, ఫోన్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన ప్రకారం... ఏపీకి చెందిన కనగల ఉదయ్‌కుమార్(29) అనే యువకుడు దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, మల్లంపేట్‌లోని ఎస్ఆర్‌కే హోమ్స్‌లోని 12వ నంబర్ విల్లాలో అద్దెకు ఉంటూ డాగ్ బ్రీడర్‌గా పని చేస్తున్నాడు. అయితే ఉదయర్‌కుమార్ నిషేధిత చరస్ మందును విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. శనివారం ఉదయం ఉదయ్‌కుమార్ దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని రాజుకాలనీలో ఓ కస్టమర్‌కు మందును విక్రయిస్తుండగా పోలీసులు అతడిని వెంబడించారు. దీంతో చెట్లపొదల మధ్యన అనుమానాస్పదంగా తచ్చాడుతూ పోలీసులకు దొరికిపోయాడు. అతడి వద్ద నుంచి ఓ సంచిలో చరస్ మందు ఉన్నట్లు గుర్తించారు. విచారణలో చరస్‌మందును హిమాచల్‌ప్రదేశ్ నుంచి తెప్పించి విక్రయిస్తున్నట్లు ఉదయ్ కుమార్ అంగీకరించాడు. అతడి వద్ద ఉన్న సెల్ ఫోన్, మందు విలువ రూ.90వేల వరకు ఉంటుందన్నారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. కాగా ఉదయ్‌కుమార్ ఉన్నత చదువులు పూర్తి చేసిన అనంతరం ఈ వ్యాపారం కొనసాగిస్తున్నట్లు సమాచారం. అతని తండ్రి రామ్మోహన్‌రావు,కుటుంబసభ్యులు కూకట్‌పల్లిలో నివాసముంటున్నారని పోలీసులు పేర్కొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM II ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT : MALKAJGIRI**
**OS.No. 79 OF 2023**

**BETWEEN:**
**B. ANNAPOORNA BAI,** W/o. B KISHAN LAL, D/o. LATE H KISHAN LAL, Aged about years, Occupation: Housewife, R/o. House No. 4-6-35, Kasar Galli, Upper Tekdi, Nizamabad, Pin-503 001. **...PLAINTIFF**

AND

1. **H.MANOHAR LAL, S/o. LATE H KISHAN LAL,** Aged: Major, Occupation: Retired Employee, R/o. H.No. 4-1-30/1, Kowkur Village, Bollaram Post, Sec-Bad-500 010, Telangana.
2. **H.UGLESHWARA RAO, S/o. LATE H KISHAN LAL,** Aged: Major, Occupation: Retired Employee, R/o H.No. 4-3-20, Kowkur Village, Bollaram Post, Sec-Bad-500 010, Telangana.
3. **H.NEELADHAR, S/o. LATE H KISHAN LAL,** Aged: Major, Occupation: Retired Employee, R/o. H.No. 4-3-17, Kowkur Village, Bollaram Post, Sec-Bad-500 010, Telangana.
4. **H.ESHWAR CHAND, S/o. LATE H KISHAN LAL,** Aged: Major, Occupation: Retired Employee, R/o. H.No. 4-5-100, Kasar Galli, Nizambad-503 001, Telangana.
5. **H.SHIVANAND, S/o. LATE H.KISHAN LAL,** Aged Major, Occupation: Business, R/o. H.No. 4-3-18, Kowkur Village, Bollaram Post, Sec-Bad-500 010, Telangana.
6. **H.MANGA, W/o. H. SHIVANAND,** Aged: Major, Occupation: Housewife, R/o. H.No. 4-3-18, Kowkur Village, Bollaram Post, Sec-Bad-500 010, Telangana.

**...DEFENDANTS**

**To**
4. **H.ESHWAR CHAND, S/o. LATE H KISHAN LAL,** Aged: Major, Occupation: Retired Employee, R/o. H.No. 4-5-100, Kasar Galli, Nizamabad-503 001, Telangana.

**NOTICE**

The above named Plaintiff has filed the above case to partition to the suit schedule property which is mention in the suit. The said case stands posted on 15-04-2024 at 10-30 A.M. If **H.ESHWAR CHAND, S/o. LATE H KISHAN LAL,** Aged: Major, Occupation: Retired Employee, R/o. H.No. 4-5-100, Kasar Galli, Nizamabad-503 001, Telangana, he shall be appear by person or through Advocate before the **HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM II ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT : MALKAJGIRI** on the said Date. Otherwise, the matter will be heard and decided as per the Procedure.

**//By Order//**
Sd/- **TANNIRU RAMBABU,** Advocate
Having Office at H.No. 11-2-471/2, Sevenhills Sadhan, Seethafalmandi, Secunderabad.